06ATP08_06ATP08.qxd 08-02-2026 PM 10:50 Page 1



## కంబదూరులో పర్యటించిన డ్వామా పీడీ

- ఉపాధి హామీ కింద చేపట్టిన పలు పనులను పరిశీలించిన పీడీ సలీం భాష

**కంబదూరు, ఫిబ్రవరి 8, ప్రభాత వార్త**


మామిడి చెట్ల పెంపకాన్ని పరిశీలిస్తున్న పీడీ సలీం భాష

ఉపాధి హామీ పథకం హార్టికల్చర్ లో భాగంగా కంబదూరు మండల కేంద్రంలో చేపట్టిన మామిడి చెట్ల పెంపకం, గోకులం షెడ్లను జిల్లా డ్వామా పీడీ సలీం భాష ఆదివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మామిడి చెట్ల పెంపకం ఏ


ఉపాధి హామీ సిబ్బందితో సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

విధంగా జరుగుతోందని లబ్ధిదారులతో మాట్లాడారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి టెక్నికల్ అసిస్టెంట్లు,ఫీల్డ్ అసిస్టెంట్ల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పలు పనుల పురోగతి , బిల్లుల చెల్లింపు వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అర్హులైన వారికి తప్పనిసరిగా జాబ్ కార్డులు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఉపాధి హామీ కూలీలకు సంబంధించిన బిల్లులు సకాలంలో చెల్లించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్లు ఉస్మాన్ అలీ, ఫిరోజ్ బాషా , ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా గౌని పాతిరెడ్డి రెండోసారి ఎంపిక

శుభాకాంక్షలు తెలిపిన కార్యవర్గ సభ్యులు

**కళ్యాణదుర్గం, ఫిబ్రవరి 08 ప్రభాతవార్త**


గౌని పాతిరెడ్డి

ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో కళ్యాణదుర్గం ప్రాంతానికి చెందిన గౌని పాతిరెడ్డిను రెండోసారి రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నుకోవడం హర్షణీయ మని పలువురు తిశిగినీ నాయకులు పేర్కొన్నారు. ఈ నెల 7, 8 తేదీలలో విజయవాడలో నిర్వ హించిన ఏపీటిఫ్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో ఈ ఎన్నికలు జరిగాయి. ఇదే సమావేశంలో రాచంరెడ్డి మాధవిను రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలిగా కూడా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శులు కె. రవి, తూమాటి రమేష్‌బాబు, రాష్ట్ర కౌన్సిలర్లు జె. వెంకటేశులు, పురుషోత్తం, ప్రమీల, జిల్లా జీవోల కమిటీ చైర్మన్ బాలా ప్రసాద్, జిల్లా కల్చరల్ కమిటీ కన్వీనర్ గురురాజ, కళ్యాణదుర్గం మండల తిశిగినీ అధ్యక్షులు కణం రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి తూమాటి శ్రీనివాసులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. అనంతపురం జిల్లాకు చెందిన ఇద్దరికి రాష్ట్ర సంఘంలో కీలక పదవులు కేటాయించినందుకు రాష్ట్ర సంఘానికి, కళ్యాణదుర్గం జోనల్ శాఖ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రైవేట్ బస్సులో లగేజీ మోతలు

- విహెచ్పి అధ్యక్షులు రవి

**కనేకల్లు ఫిబ్రవరి 08 ప్రభాతవార్త**



ప్రైవేటు బస్సుల్లో లగేజీ

ప్రైవేటు బస్సుల్లో లగేజీ కి డబ్బులు ఇస్తాను సారంగా వసూలు చేస్తున్న పట్టించుకునే నాథుడే లేదని విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షులు రవి ఆవేదన వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాదు నుండి కనేకల్లుకు అద్వైత్ ట్రావెల్స్ నందు పార్సల్స్ హైదరాబాద్ నుండి కనేకల్ కు నాలుగు చిన్న సంచులకు 1100 రూపాయలు లగేజీ చార్జి చేయడం విడ్డూరంగా ఉందన్నారు. వేరే ప్రైవేట్ ట్రావెల్స్ లో అనగా హైదరాబాద్ నుండి రాయదుర్గానికి ఇతర ప్రైవేట్ ట్రావెల్స్ లో 50 నుండి 100 రూపాయలు మాత్రమే తీసుకుంటున్నారు అన్నారు. కానీ కనేకల్ కు బుక్ చేసినందుకు ఒకేసారి నాలుగు చిన్న బ్యాగులకే 40 నుండి 50 కేజీల అన్ని బ్యాగులు చేరి తూకం ఉంటాయి ఈ కొద్దిపాటి పార్సల్కే 1100 రూపాయలు చార్జ్ చేసినారు ఒక మనిషికి కూడా అంత ఛార్జ్ ఉండటం లేదు ఈ పార్సల్ ఛార్జ్ చూసి కనేకల్ బదులుగా రాయదుర్గానికే పార్సల్ చేపించుకుని ఉంటే బాగుండునని ఆయన అన్నారు. అధికారులు స్పందించి ప్రైవేటు బస్సుల లగేజీ దోపిడీలను అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు

## ఘనంగా ముగిసిన శ్రీ బూదిగుమ్మ సంజీవరాయుని తిరునాల్లు

**బెలుగుప్ప, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**


సంజీవరాయునికి పూజలు నిర్వహిస్తున్న పూజారి

బెలుగుప్ప మండల పరిధిలో బూదిగుమ్మరావుసాగ్రంలో సంజీవనాయుని తిరునాళ్ల శ్రీవేంకటేశ్వరస్వామి ఘనంగా ముగించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. మూడు రోజుల నుంచి ఈ తిరునాళ్లలో భక్తులు మాఘమాసంలో వేకువజామునే స్నానాలు ఆచరించి, శ్రీ సంజీవరాయుని స్వామి, వేంకటేశ్వరస్వామికి భక్తి శ్రద్ధలతో మొక్కులు తీర్చుకున్నారు. అందులో భాగంగా ఆలయ ఆవరణంలో రెండు రోజుల నుంచి సుందరకాండ హోమాలను వేద పండితుల చేత నిర్వహించామని ఆలయ కమిటీ చైర్మన్ టి.ఎర్రిస్వామి తెలిపారు. అనంతరం భక్తాదులు తినుబండారాలను కొనుకోవడానికి అధిక సంఖ్యలో పాల్గొని ప్రాంగణమంతా కిటకిటలాడింది. ఈ స్వామివారిని దర్శించడానికి ఆంధ్ర, ఇతర రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. రెండు రోజుల నుంచి వచ్చిన భక్తాదులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వ హించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతయ్య, డిఎస్పీ సాయినాథ్, నారా యణస్వామి, శంకరప్ప, శివశంకర్, దేవాదాయ అధికారి బాబు, పూజా రులు జ్ఞానేశ్వరరావు, వాసుదేవ తదితరులు పాల్గొన్నారు.


హోమాలు నిర్వహిస్తున్న దృశ్యం

## అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే పూజ


భూమి పూజ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కాలవ

**కనేకల్ ఫిబ్రవరి 08 ప్రభాతవార్త**

కనేకల్లు మాల్యం వేదవతి హగిరి మీద వంతెన లేక ప్రజలు నరకయాతన పడేవారు. ఈ దుస్థితి రాయదుర్గం శాసనసభ్యులు ప్రభుత్వ విప్పు కాల్వ శ్రీనివాసులు దృష్టికి తెలుగుదేశం పార్టీ నాయకులు తీసుకువెళ్లగా ఎమ్మెల్యే స్పందించి నూతన బ్రిడ్జి నిర్మాణం కొరకు 6 కోట్లతో నిధులు మంజూరు చేయించారు. ఆదివారం ఈ పనులకు ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు చేతుల మీదుగా భూమి పూజ నిర్వహించి ప్రారంభించారు. అలాగే హనుమాపురం లో నూతనంగా నిర్మించిన సిమెంట్ రోడ్డు కి పూజ నిర్వహించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ వ వన్నా రెడ్డి హనుమాపురం ప్రెసిడెంట్ జయ రామ చౌదరి ఎంపీటీసీ నరేంద్ర బాబు నాయకులు వేలూరు మరియప్ప మిల్లు చంద్రశేఖర్ గుప్తా చెరువు సంఘం అధ్యక్షులు బీటి రమేష్ గాజుల విజయ్ కుమార్ ఆనంద రాజులు పాల్గొన్నారు.

## పరీక్ష రాసేటప్పుడు భయాన్ని విడనాడాలి

-ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సభ్యులు బంగి శివ


పరీక్షలను పరిశీలిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు బంగి శివ

**కనేకల్లు ఫిబ్రవరి 08 ప్రభాతవార్త**

విద్యార్థులు పరీక్షలు అంటే భయపడడం మానుకోవాలని పరీక్షలు అంటే భయపడకుండా లక్ష్యసాధన కోసం మీ పెన్నును గురి పెట్టాలని పదవ తరగతి విద్యార్థులకు విద్యార్థి నాయకులు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సభ్యులు బంగి శివ విద్యార్థులకు సూచించారు. కనేకల్ పట్టణంలోని 10 వ తరగతి విద్యార్థులకు భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రజ్ఞ వికాస్ మాదిరి పరీక్షను నిర్వహించారు. ఆదివారం కనేకల్ పట్టణంలోని స్థానిక ఏపి మోడల్ స్కూల్ లో నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు బంగిశివ, యూటిఎఫ్ జిల్లా కౌన్సిల్ సభ్యులు నరసింహులు ప్రశ్నాపత్రాలు విడుదల చేశారు. పరీక్ష హాల్ ను పరిశీలించారు. 10 వ తరగతి విద్యార్థులు పరీక్షలంటే భయం పోగొట్టుకోవాలని, మాదిరి పరీక్షలను రాయడం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. విద్యార్థి సంఘాల నాయకులు సమస్యలపై పోరాటాలే కాకుండా విద్యార్థుల చదువుకు ఉపయోగపడే విధంగా ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయ మన్నారు. వందలాదిమంది విద్యార్థులు పరీక్షలు రాశారని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు బంగి శివ తెలియజేశారు. విద్యార్థుల్లో పరీక్షల భయం పోగొట్టేందుకు రాష్ట్ర వ్యాప్తంగా యూటిఎఫ్ తో కలిసి ఈ ప్రజ్ఞ వికాస్ పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు ఎస్ఎఫ్ఐ నాయకులు వలి సచిన్ జస్వంత్ భాస్కర్ కిరణ్ చరణ్ పాల్గొన్నారు

## కుటుంబ కలహాలతో యువకుడు ఆత్మహత్య


రవికుమార్ (ఫైల్‌ఫోటో)

**వజ్రకరూరు ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**

కుటుంబ కలహాలతో పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుని యువకుడు మృతి చెందిన ఘటన ఆదివారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. మృతుడి తల్లి వరాలమ్మ పోలీసులకు ఫిర్యాదు చేసిన మేరకు మృతుడు రవికుమార్ (25) వివాహం చేసుకుని, స్థానికంగా ఉన్న గ్యాస్ ఏజెన్సీలో కంప్యూటర్ ఆపరేటర్ గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గత కొంత కాలంగా భార్యాభర్తల మధ్య కలహాలు మొదలయ్యాయి. నిన్నటి ఉదయం 11:30 గంటల ప్రాంతంలో ఆత్మహత్య చేసుకోవడానికి చింతలాంపల్లి రస్తాలో ఉన్న పామిడి ఆంజనేయులు అనే రైతుకు చెందిన పొలం లోకి పెట్రోల్ తీసుకొని వెళ్ళాడు. సోదరుడైన రవితేజ, స్నేహితుడు శివకు ఆత్మహత్య చేసుకుంటున్నట్లుగా ఫోన్ ద్వారా సమాచారం అందిం చాడు. వారు కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి గాలిస్తుండగా ఘటన స్థలంలో మంటలు చెలరేగడాన్ని చూసి దగ్గరకు వెళ్లి పరిశీలించారు. అప్పటికే శరీరం కాలిపోయి మృతిచెందిన రవిని చూసి కుటుంబ సభ్యులు విలపిం చారు. పోలీసులకు సమాచారం అందించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమి త్తం గుంతకల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు ఎస్ఐ నాగ స్వామి తెలిపారు. మృతుడికి భార్య ఉన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

**వజ్రకరూరు ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**


నగదు అందజేస్తున్నత టిడిపి నాయకుడు ప్రభాకర్

మండలంలోని కొత్త కడమలకుంట గ్రామానికి చెందిన చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త కుడుముల నారాయణస్వామి శనివారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఆర్థిక శాఖ మంత్రిపయ్యావుల కేశవ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు మృతునికుటుంబ సభ్యులను పరామర్శించి, అంత్యక్రియల నిమిత్తం 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని స్థానిక టిడిపి నేతల చేతుల మీదుగా అందించారు. కార్యకర్తల శ్రేయస్సు కోసం నిరంతరం పరితపించే పయ్యావుల సోదరులకు మృతుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## లారీ ఢీకొని విద్యుత్ స్తంభాలు ధ్వంసం

**గుత్తి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**

గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని ఆర్ఎస్‌కు వెళ్లే రహదారిలో గుర్తు తెలియని ఓ లారీ కంటైనర్ డివైడర్లను ఢీకొనడంతో విద్యుత్ స్తంభాలు ధ్వంసమయ్యాయి. గుత్తి – పత్తికొండ రహదారిపై వేగంగా వెళుతున్న లారీ రోడ్డు మధ్యలో ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలను ఢీకొనడంతో అవి కాస్త నేలకూలాయి. దీంతో దాదాపు లక్ష రూపాయల వరకు ఆస్తి నష్టం సంభవించింది. లారీ డ్రైవర్ అక్కడి నుండి వేగంగా వెళ్ళిపోయాడు. ఈ సంఘటనపై మున్సిపల్ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారని సమాచారం.


నేల కూలిన విద్యుత్ స్తంభం

## విద్యార్థులు కష్టపడి కాదు ఇష్టపడి చదవండి: ఎమ్మెల్యే రాజు


హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రాజు.


విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు.

**మడకశిర టౌన్ ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**

విద్యార్థి విద్యార్థినీలు కష్టపడి కాదు ఇష్టపడి చదవాలని కేవలం ఒక చదువు వల్లనే ప్రపంచాన్ని జయించగల శక్తి మీకు వస్తుందని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు విద్యార్థులకు తెలిపారు. మడకశిర పట్టణంలోని ఆదివారం సాయంత్రం స్థానిక బిసి బాలికల వసతి గృహం, ఎస్సీ బాలికల వసతి గృహ విద్యార్థినీ, విద్యార్థులకు దుప్పట్లు, అట్టలు, పెన్నులు, బాలురకు క్రికెట్ కిట్టు జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే రాజు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ: విద్యార్థి విద్యార్థినీలు బాగా చదువుకుంటేనే మీ కుటుంబంలో మీ తరం నుండి మీ పిల్లలు వాళ్ల పిల్లలు కూడా చదువుకునే అవకాశం మీకు ఉందని తెలిపారు. విద్యార్థులు సమయాన్ని వృధా చేసుకోకుండా అవసరమైన ఆలోచనలకు సమయాన్ని కేటాయించకుండా మీరు చదివే సమయాన్ని మీరు కేవలం చదువుపై శ్రద్ధ పెట్టి చదివితే జీవితంలో ఉన్నత స్థాయికి ఎదుగుతారని ఆయన తెలిపారు. జీవితాన్ని మార్చే శక్తి అవకాశం మీకు ఉందన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయులు బోధించే పాఠాలను శ్రద్ధగా విని చదువు ద్వారా మీకు ధైర్యం ప్రశ్నించే తత్వం వస్తుందన్నారు. విద్యార్థులు ఒకరిపై ఆధారపడకుండా మీకు మీరే జీవితంలో బతకగలిగే బలాన్ని కేవలం ఒక చదువు వల్ల మాత్రమే ఇవ్వగలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వక్కలిగ చైర్మన్ లక్ష్మీనారాయణ. రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి. మండల కన్వీనర్ నాగరాజు. సోషియల్ వెల్ఫేర్ డిడి రెడ్డి బాలాజీ. ఎస్ డబ్ల్యూ నరసింహారావు. ఏపీ సి డబ్ల్యూ గంగాధర్. వార్డెన్లు సునీత. సుజాత. హుస్సేన్. విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నగరేశ్వర ఆలయంలో అన్నదానం


అన్నదానం చేస్తున్న దృశ్యం

**గుత్తి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**

గుత్తి పట్టణంలోని కోటలో వెలసిన పురాతన శ్రీనగరేశ్వరస్వామి దేవాలయంలో ఆదివారం పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మాఘమాసం మూడవ ఆదివారం పురస్కరించుకుని స్వామివారికి వేకువజామునే సుగంధద్రవ్యాలతో పంచామృతాభిషేకాలు గావించారు. స్వామివారిని పుష్పాలతో ఆకర్షణీయంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. ఈ సందర్భంగా గూగూడు కుల్లాయిశెట్టి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శివమాలదారులకు, ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు ఖాశీం, అనిల్, శివ, ఈశ్వర్, అశోక్, శివప్ప, మల్లికార్జున, బాలుతో పాటు ఖాజా, రామకృష్ణ, గోపాల్, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా శ్రీకాశీవిశ్వేశ్వరస్వామి దేవస్థానంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై వుంచి గ్రామోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

## రెండు దశాబ్దాల తరువాత విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


2004-05 పదవ తరగతి పూర్వ విద్యార్థులు

**పరిగి ఫిబ్రవరి 8(ప్రభాత వార్త)**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004-05 పదో తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అప్పట్లో బోధన చేసిన ఉపాధ్యాయులకు ఘనంగా బ్యాండ్ మెలంతో స్వాగతం పలికారు

అనంతరం వ్యాయామ ఉపాధ్యాయుడు సురేష్ మాట్లాడుతూ 2005 సంవత్సర విద్యార్థులు గురుకుల పాఠశాల విద్యార్థులతో ఆటల పోటీలలో పోటీ పడుతూ మీరు తీసుకువచ్చిన ట్రోఫీ లు జిల్లా స్థాయిలో పాఠశాల పేరు తీసుకువచ్చిన ఘనత మీదంటూ అదే విధంగా అప్పటి నుండి ఇప్పటి దాకా నాపేరు పరిగి సురేష్ గా మారిపోయింది అంటూ సంతోషం వ్యక్తం చేశారు సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు అలరించారు.

పూర్వ విద్యార్థులు పాత జ్ఞాపకాలు గుర్తుచేసుకుంటూ కలివిడిగా పాఠశాలలో తిరుగుతూ చదువుకున్న పాఠశాల లో ఇరవై సంవత్సరాల తరువాత కలవడం ఎంతో సంతోషంగా ఉంది అంటూ హర్షం వ్యక్తం చేశారు అనంతరం పూర్వ విద్యార్థులు పాఠశాలకు తమ గుర్తుగా ముప్పై వేల రూపాయలు విలువగల ప్రొజెక్టర్ సౌండ్ సిస్టమ్ అందజేశారు పాఠశాల ఆవరణంలో ఉపాధ్యాయులతో చెట్లను నటించారు పూర్వ విద్యార్థి అయినటువంటి ప్రొడ్యూసర్ కొల్లకుంట నాగరాజు ఆధ్వర్యంలో బోజన వసతి కల్పించారు అనంతరం ఉపాధ్యాయులకు శాలువ, పూల మాలలతో సత్కరించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్, లక్ష్మయ్య, కృప సత్యరాజ్, వహీదా ఖాన్, చందన శ్రీ, విజయకుమార్, నాగరాజు, సురేష్, రామాంజి, మాస్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు లక్ష శుద్ధితో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి: ఎమ్మెల్యే రాజు


పాఠశాల వార్షికోత్సవంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజు

**మడకశిర టౌన్ ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**

శ్రీ సరస్వతి విద్యా మందిరం పాఠశాల 52వ వార్షికోత్సవంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే రాజు. విద్యార్థులు లక్ష శుద్ధితో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు జిల్లా అధ్యక్షులు, టిటిడి బోర్డు మెంబర్, ఎమ్మెల్యే రాజు తెలిపారు. పట్టణంలోని శ్రీ సరస్వతి విద్యా మందిరం పాఠశాల 52వ వార్షికోత్సవ వేడుకలు పాఠశాల ప్రాంగణంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆదివారం సాయంత్రం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రాజు హాజరై వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ: క్రమశిక్షణ, నైతిక విలువలు కలిగిన విద్యార్థులే రేపటి దేశ పౌరులని అన్నారు. విద్యార్థులు లక్ష శుద్ధితో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పేర్కొన్నారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు చదువుతోపాటు అన్నిరంగల్లోనూ నైపుణ్యం సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు డ్రగ్స్ వంటి చెడు వ్యసనాలకు బానిసలు కాకూడదని, లక్ష్యం వైపు పయనిస్తూ ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. శ్రీ సరస్వతి విద్యా మందిరం 52వ వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సంస్కృతిక కార్యక్రమాలు, జానపద నృత్యాలు సభికులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం పాఠశాల యాజమాన్యం ఎమ్మెల్యే రాజు కి జ్ఞాపికను అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, రాష్ట్ర వక్కలిగ చైర్మన్ లక్ష్మీనారాయణ. రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి. మండల కన్వీనర్ నాగరాజు. పాఠశాల కమిటీ సభ్యులు గోపాలకృష్ణ. బద్రీనాథ్. పూర్వ విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంతో భూసార పరిరక్షణ, అధిక దిగుబడులు..!

-జై కిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు నాగమల్లి ఓబులేష్

-ఉండబండలో మిరప పంట పరిశీలించి రైతు దంపతులకు అభినందనలు



పంట కోతల్లో రైతు దంపతులు సంజీవరెడ్డి, సుబ్బలక్ష్మి, పంట దిగుబడిని పరిశీలిస్తున్న నాగమల్లి ఓబులేష్

**ఉరవకొండ, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**

రసాయన మందులను వినియోగించకుండా సహజసిద్ధ ఎరువులను వినియోగించి ప్రకృతి వ్యవసాయం చేస్తే భూసార పరిరక్షణ జరిగి అధిక దిగుబడులను సాధించి లాభపడవచ్చని జై కిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు నాగమల్లి ఓబులేష్ అన్నారు. నియోజకవర్గంలోని విడపనకల్లు మండలం ఉండబండ గ్రామంలో ఆదర్శ రైతు దంపతులు సంజీవరెడ్డి, సుబ్బలక్ష్మి పూర్తిగా సేంద్రీయ ఎరువులతో సాగు చేసిన మిరప పంటను ఆదివారం పరిశీలించి రైతు దంపతులను అభినందించారు. ఈ సందర్భంగా నాగమల్లి ఓబులేష్ మాట్లాడుతూ రైతు దంపతులు సంజీవరెడ్డి, సుబ్బలక్ష్మి గత జూన్ నెల తొలకరిలో ప్రణాళికా బద్ధంగా సాగు మొదలు పెట్టారన్నారు. తమ పొలంలో జనుము, జీలుగ వంటి పచ్చిరొట్టె ఎరువులను సాగుచేసి పూత దశలో వాటిని భూమిలోకి కలియదున్నడం ద్వారా నేలకు జీవం పోశారన్నారు. ఈ పద్ధతివల్ల రసాయన ఎరువుల అవసరం లేకుండానే నేలకు కావలసిన పోషకాలు పుష్కలంగా అందాయని తద్వారా పెట్టుబడి ఖర్చు కూడా భారీగా తగ్గిందన్నారు. చీడపీడలను తట్టుకొని పంట ఆరోగ్యంగా పెరగ్గా నేడు పంట కోతలు జరుగుతుండగా మిరప రంగు, సైజు ఆకర్షణీయంగా కనిపిస్తోందన్నారు. రైతు దంపతులు పర్యావరణాన్ని పరిరక్షిస్తూ ఎందరికో స్ఫూర్తినిస్తున్నారని కొనియాడారు. నేలతల్లిని ఆరోగ్యంగా ఉంచుకుంటే అది మనకు నాణ్యమైన, స్వచ్ఛమైన ఆహారాన్ని, లాభాలను, ఆరోగ్యాన్ని అందిస్తుందని పేర్కొన్నారు.

## అనాధలకు అన్నదానం


అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

**గోరంట్ల, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**

గోరంట్ల మండలం జనసేన నాయకుడు ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రోగ్రామింగ్ కమిటీ సభ్యుడు పొగతోట వెంకటేష్ కుమారుడు లోహిత్ రాయల్ 5వ జన్మదినం సందర్భంగా గోరంట్లలోని మంజులమ్మ అనాధ ఆశ్రమంలోని వృద్ధులు, పిల్లల ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో పొగతోట వెంకటేష్, భార్య హేమావతి, జిల్లా కార్యదర్శి సురేష్, జిల్లా సంయుక్త కార్యదర్శి చిలమతూరి వెంకటేష్, మండల అధ్యక్షులు సంతోష్, నియోజకవర్గం నాయకుడు అనిల్‌కుమార్, వానవోలు సింగిల్ విండో డైరెక్టర్ నాగేష్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నరేష్, తెలుగుదేశం నాయకులు, స్టోర్ డీలర్లు జెరిపిటి సురేంద్ర, ఎంఎస్ సురేష్, జనసేన మండల నాయకులు తిరుపాల్, గోవిందప్ప, గాజుల రమేష్, సింగిరెడ్డి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ న్యూ ఇండియా రాష్ట్ర అధ్యక్షునిగా ఎంబి మహేష్ బాబు

**అనంతపురం రూరల్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**


ఎంబి మహేష్ బాబు

జాతీయ క్రీడలు, కళలు మరియు సంస్కృతి సెల్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభాగానికి రాష్ట్ర అధ్యక్షునిగా యోగ మాస్టర్ ఎంబి మహేష్ బాబు కేంద్ర కోర్ కమిటీ ద్వారా నియమితులయ్యారు. ఈ నియామకం ఈ రోజు నుండి తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు అమలులో ఉంటుంది. ఈ సందర్భంగా మహేష్ బాబు ఆనంద వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బాధ్యతలను తనకి అందించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, క్రీడలు, కళల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

## పలువురు టిడిపి లోకి చేరిక

- బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత చేస్తున్న అభివృద్ధి చూసి పార్టీలో చేరాం.



తెదేపా కండువా కప్పి ఆహ్వానం పలుకుతున్న మంత్రి సవిత

రొద్దం. ఫిబ్రవరి 8 ప్రభాతవార్త.

బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత చేస్తున్న అభివృద్ధి పనులు చూసి తెలుగుదేశం పార్టీలోకి వచ్చామని మంత్రి సవిత కండువా వేసి పార్టీ లోకి ఆహ్వానం పలకడం చాలా సంతోషంగా ఉందని తురకల పట్నం గ్రామానికి చెందిన బోయ జనార్ధన్ మారుతి శ్రీనివాసులు జీవన్ యతేంద్ర నీరుగంటి రామాంజినప్ప గోవిందప్ప తదితరులు టిడిపిలోకి చేయడం జరిగింది. సందర్భంగా మంత్రి సవిత ఆధ్వర్యంలో మాట్లాడుతూ మాదవనాయుడు ఆధ్వర్యంలో మేమందరం పార్టీలోకి చేరడం చాలా సంతోషంగా ఉందని రాబోవు రోజుల్లో తురకలాపట్నం పంచాయతీలో తెలుగుదేశం పార్టీని మరింత పటిష్టంగా ఉండేలా పార్టీ కోసం కష్టపడి పార్టీని మరింత ముందుకు తీసుకెళ్తామని నాయకులను కార్యకర్తలను సమన్వయం చేసుకొని రాబోవు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరేస్తామని తెలియజేశారు ఈ కార్య క్రమంలో బోయ్రశీనివాసులు కురుబ శ్రీనివాసులు హరికృష్ణ పాల్గొన్నారు

## సమగ్ర సమాచారంతో రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలు అందజేయాలి

ఆర్డిఓ మహేష్




రీ సర్వే పాస్ పుస్తకాల పంపిణీ పై రెవిన్యూ అధికారులకు సూచనలు చేస్తున్న ఆర్డిఓ మహేష్

తాడిమర్రి ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త)

మండలంలో రీ సర్వే జరిగిన గ్రామాలలోని రైతులకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పట్టాదారుపాస్ పుస్తకాలు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అందులో భాగంగా రైతులభూముల వివరాలను పరిశీలించి వాటిలో ఉన్న తప్పు ఒప్పులను సవరించేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని ఆర్డీవో మహేష్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలోని సచివాలయం1 లో చేపట్టినపట్టాదార్ పాస్ పుస్తకాల పరిశీలన కార్యక్రమాన్ని తనిఖీ చేసిన ఆర్డీవోమహేష్ తాహసిల్దార్ భాస్కర్ రెడ్డి ద్వారా సమాచారాన్ని సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టాదారు పాసు పుస్తకాల పరిశీలన కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేసి రైతులకు సమగ్ర సమాచారంతో పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేయాలని తెలిపారు.

## చిన్నారుల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలి

ధర్మవరంటౌన్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



చిన్నపిల్లలకు వైద్యచికిత్సలు అందిస్తున్న దృశ్యం

చిన్నారుల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని చిన్నపిల్లల వైద్యులు మహమ్మద్ గౌస్ తెలిపారు. ఆదివారం స్థానిక స్పందన ఆస్పత్రిలో వైద్యులు బషీర్, సోనియా ఆధ్వర్యంలో చిన్నపిల్లల వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో జలుబు, జ్వరం, దగ్గు, న్యూమోనియా, పచ్చకామెర్లు, విరేచనాలు తదితర జబ్బులకు పరీక్షించి ఉచితంగా మందులను పంపిణీచేశారు. మొత్తం 64 మంది చిన్నారులకు వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన వారిని అడ్మిట్ చేసుకుని ఎన్టీఆర్ వైద్యసేవ ద్వారా ఉచితంగా వైద్యసేవలు అందించడం జరుగుతుందని వైద్యులుతెలిపారు. అనంతరం చిన్నపిల్లల పట్ల తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.

## ఏపీటీఎఫ్ రాష్ట్ర కమిటీలో ఇద్దరికిచోటు



ముత్యాలప్ప,



కోనంకి అశోక్ కుమార్

ధర్మవరంటౌన్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

విజయవాడలో ఆదివారం జరిగిన ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో నూతన రాష్ట్ర కమిటీని ఏకగ్రీవంగా ఎంపికచేశారు. సత్యసాయిజిల్లా నుండి రాష్ట్ర కమిటీలో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కోనంకి అశోక్ కుమార్, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ బీకే ముత్యాలప్ప ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేసి వాటి పరిష్కారానికి కృషిచేయడం వల్ల తమకు ఈ పదవులు దక్కాయని అశోక్ కుమార్, ముత్యాలప్పలు పేర్కొన్నారు. దీంతో ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రదానకార్యదర్శులు కోదూరు శ్రీనివాసులు, ఆర్ చంద్ర, జిల్లా గౌరవాధ్యక్షులు త్రిమూర్తి, జిల్లా ఉపాధ్యక్షులు బలరామ్, రవీంద్రరెడ్డి, జిల్లాకార్యదర్శి శ్రీనివాసులు, రాష్ట్ర కౌన్సిలర్ వాసుకుమార్, రవికుమార్, ధర్మవరం మండల అధ్యక్ష, ప్రదానకార్యదర్శులు శివానంద, ఈశ్వరయ్య, గోపీ, ఆంజి, దుర్గాప్రసాద్, రామకృష్ణ, రామాంజినేయులు, హరి తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## ఇంటర్ ప్రాక్టికల్స్ పరీక్షలు తనిఖీచేసిన రాష్ట్ర పరిశీలకులు

ధర్మవరంటౌన్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

ధర్మవరం పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్ ప్రాక్టికల్స్ పరీక్షలను ఇంటర్ బోర్డు రాష్ట్ర పరిశీలకులు సురేశ్ తనిఖీ చేశారు. ఈ మేరకు ప్రాక్టీకల్స్ పరీక్షా కేంద్రాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట కళాశాల ప్రిన్సిపల్ వనితావాణి ఉన్నారు.



ఇంటర్ ప్రాక్టికల్స్ తనిఖీకి వచ్చిన రాష్ట్రపరిశీలకులు సురేశ్

## ఘంటసాల పాటలతో మనసుకు ప్రశాంతత

- శ్రీకృష్ణదేవరాయల జయంతిని ఘనంగా నిర్వహిస్తాం
- కవులకు,కళాకారులకు గాయకులకు సహకార అందిస్తాం
- ఘంటసాల 53వ వర్ధంతి కార్యక్రమంలో మంత్రి సవిత



మాట్లాడుతున్న మంత్రి సవిత

పెనుకొండ ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త )

సుమధుర గాయకులు ఘంటసాల మధుర గానం వింటే మనసుకు ఎంతో ప్రశాంతత చేకూరుతుందని మంత్రి సవిత తెలిపారు. ఆదివారం పట్టణంలోని ఘనగిరి లలిత కళాపరిషత్ (అఫీషియల్ క్లబ్) లో ఘనగిరి కళా నాటక మండలి ఆధ్వర్యంలో ఘంటసాల 53వ వర్ధంతి సందర్భంగా మధుర గీతాల విభావరి కార్యక్రమాన్ని కళా నాటక మండలి ఈశ్వరయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి సవిత మాట్లాడుతూ ఘంటసాల మధుర గీతాలు సూర్యచంద్రులు ఉన్నంతవరకు ఉంటాయని ఆయన గానం వింటే మనసుకు ఎంతో ప్రశాంతత చేకూరుతుందని, తన తండ్రి దివంగత మాజీ మంత్రి రామచంద్రరెడ్డి ఘంటసాల పాటలు వింటూ మనసుకు ప్రశాంతతన చేకూర్చుకునేవారని తెలిపారు. రాయలేలిన పెనుకొండ లో కృష్ణదేవరాయల పాలనలో కవులను కళాకారులను, గాయకులను ఆదరించారని, ఇప్పుడు కూడా వీరందరినీ ప్రోత్సహిస్తామని మంత్రి సవిత తెలిపారు. త్వరలో పెనుకొండలో శ్రీకృష్ణదేవరాయల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సగర ఉప్పర కార్పొరేషన్ ఛైర్ పర్సన్ వెంకటరమణ, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కేశవయ్య, అనంతపురం మెడికల్ కళాశాల ప్రొఫెసర్ రవికుమార్, టిడిపి నాయకులు మాధవ నాయుడు, ఘనగిరి లలిత కళాపరిషత్ అఫీషియల్ క్లబ్ ప్రెసిడెంట్ కేశవయ్య, కార్యదర్శి మెహర్ బాబు, జాయింట్ సెక్రటరీ కురుబ నంజుండ, క్లబ్ మెంబర్స్, పెనుకొండ అర్బన్ టిడిపి కన్వీనర్ శ్రీ రాములు, పట్టణ టిడిపి మహిళా అధ్యక్షురాలు రమణమ్మ, మహిళా నాయకురాళ్ళు చంద్రకాంతమ్మ, లక్ష్మీదేవి, కళాకారులు నారాయణస్వామి, హాండ్స్ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా మదరస వార్షికోత్సవాలు




మదరస వార్షికోత్సవంలో పాల్గొన్న ముస్లిం పెద్దలు

పావగడ, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

పావగడ జామియా షాది మహల్లో ఆదివారం మదరస ఐదవ వార్షికోత్సవాలు వైభవంగా జరిగాయి ఈ సందర్భంగా అరబ్బీ చదివిన విద్యార్థులకు వార్షిక పరీక్షలు నిర్వహించారు పరీక్షలలో ప్రథమ ద్వితీయ మరియు తృతీయ స్థానాలను పొందిన విద్యార్థులకు బహుమతులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ముతవల్లి లతీఫ్ సాబ్, మహమ్మద్ ఫజులుల్లా, జావిద్ సాబ్, షమీవుల్లా, అల్తాఫ్ సాబ్, ఆర్ టి ఖాన్, షా బాబు, అలిమ్, నిజాం వారి, నవాబ్ జాన్, షాకీర్, రియాజ్, సికిందర్ మహమ్మద్, ఇమ్రాన్ ,షఫీ ఉల్లా తదితరులున్నారు.

## భక్తజన సందోహం నడుమ శ్రీలక్ష్మీఆదినారాయణస్వామి బ్రహ్మరథోత్సవం



శ్రీలక్ష్మీఆదినారాయణస్వామి బ్రహ్మరథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

లేపాక్షి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

ఆంధ్ర, కర్ణాటక రాష్ట్ర సరిహద్దులోని ఎల్లోడు గ్రామంలో వెలసిన శ్రీలక్ష్మీఆదినారాయణస్వామి బ్రహ్మరథోత్సవం ఆదివారం భక్తజన సందోహం నడుమ అంగరంగ వైభవంగా జరిగింది. స్వామివారి ఉత్సాహ విగ్రహాలకు ఎల్లోడు గ్రామంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా ఆదినారాయణస్వామి కొండపై స్వామివారికి అభిషేకార్చనలు నిర్వహించారు. ఆదినారాయణస్వామి నామస్మరణలతో ఎల్లోడు గ్రామం నుండి ఉత్సవ విగ్రహాలను భక్తజన సందోహం నడుమ ఊరేగింపుగా తీసుకువచ్చారు. బ్రహ్మరథంపై స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని ఉంచారు. ఈ సందర్భంగా బాగేపల్లి శాసనసభ్యుడు సుబ్బారెడ్డి బ్రహ్మరథానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేలాది మంది భక్తజన సందోహం నడుమ బ్రహ్మరథోత్సవ కార్యక్రమం ముందుకు సాగింది. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు ప్రసాద్, కమిటీ సభ్యులు స్వామివారికి ఆభరణాలు ఊరేగింపుగా తీసుకువచ్చి అందజేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గుడిబండ పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. గతంలో కంటే ఈ ఏడాది శ్రీలక్ష్మీఆదినారాయణస్వామి బ్రహ్మరథోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. బ్రహ్మరథోత్సవాన్ని పురస్కరించుకొని భక్తులు పలుచోట్ల అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పలువురు మజ్జిగ, నీటిప్యాకెట్లను పంపిణీ చేశారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం జరిగింది.

## ప్రముఖులకు వివాహ కార్యక్రమంకు ఆహ్వానం



మొలకాల్మూరు ఎమ్మెల్యే ను వివాహ కార్యక్రమానికి ఆహ్వానిస్తున్న బండి క్రిష్టప్ప

డి.హిరెహాళ్ ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప తన కుమారుడు నరేంద్ర వివాహ కార్యక్రమం కు పలువురు ప్రముఖులను ఆహ్వానించారు. ఆదివారం వాల్మీకి సంఘం అధ్యక్షులు బండి ఆ సేవాసమితి ప్రధాన సలహాదారులు తలారి రాజప్ప, మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, కొడగల్ రుద్ర సభ్యులతో కలిసి ఆయన బళ్ళారి, మొలకాల్మూరు, రాంపుర తదితర ప్రాంతాలకు చెందిన పలువురు ప్రముఖులను కలుసుకొని పెళ్లి పత్రికలు అందజేసి తన కుమారుడి వివాహ కార్యక్రమానికి ఆహ్వానించారు. కర్ణాటక చిత్రదుర్గం జిల్లా మొలకాల్మూరు ఎమ్మెల్యే ఎన్.వై.గోపాలకృష్ణ, బళ్లారి నగర ఎమ్మెల్యే గుమ్మనూరు నాగేంద్ర, మొలకాల్మూరు మాజీ ఎమ్మెల్యే నేర్లగుంట తిప్పేస్వామి, బిజెపి మాజీ మండల కన్వీనర్ డాక్టర్ పి.ఎం మంజునాథ్, సిఐ నాగరాజు, ఎస్సై మహేష్ లక్ష్మణ హోస్పేటె, బళ్ళారి కార్పొరేటర్ సలహాదారులు గుమ్మనూరు జగన్నాథ్ తదితరులను కలుసుకొ న

రాయదుర్గం పట్టణం మార్కెట్ యార్డ్ లో జరుగును నూతన కుమారుడి వివాహానికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బళ్లారి జిల్లా వాల్మీకి సంఘం అధ్యక్షులు ముది మల్లయ్య, రాయదుర్గం సంక్షేమ సేవా సమితి సేవాసమితి సభ్యులు నాగలాపురం గోవిందు, బిబిఆర్, ఓబుళాపురం తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షులు తాయప్ప, లక్ష్మీనారాయణ, మిత్రులు విశ్రాంతి ఉద్యోగి గొల్ల గోపాల్, కోపరేటివ్ సొసైటీ విశ్రాంతి డీలర్ వడ్డే మారెప్ప, చిరు వ్యాపారి గాజుల భీమరాజులు పాల్గొన్నారు.

## ఘనంగా కెఎన్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంఎల్ఏ

గుడిబండ ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

మండల పరిధిలోని కెఎన్ పల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఎంఎస్ రాజు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎంఎస్ రాజు మాట్లాడుతూ విద్య అనేది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తివంతమైన ఆయుధమని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించి పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వక్కలిగ కార్పొరేషన్ ఛైర్మన్ లక్ష్మీనారాయణ, సింగిల్ విండో అధ్యక్షుడు మద్దనకుంటప్ప, జిల్లా లింగాయత్ అధ్యక్షుడు దుర్గేష్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్, కెఎన్ పల్లి సురేష్, గిరి తిమ్మప్ప, శ్రీధర్, దాసరపల్లి నాగరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## శివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఆర్జె రత్నాకర్‌కు ఆహ్వానం



ఆర్జే రత్నాకర్ కు ఆహ్వాన పత్రిక అందిస్తున్న బోర్డు సభ్యులు

పుట్టపర్తి రూరల్ ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

ప్రసిద్ధ శైవ క్షేత్రమైన శ్రీకాళహస్తి శివరాత్రి ఉత్సవాలకు సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్జే రత్నాకర్ ను ఆహ్వానించారు. ఆదివారం ప్రశాంతి నిలయంలోని ఆయన కార్యాలయంలో శ్రీకాళహస్తి బోర్డు సభ్యులైన చిన్నప్పుడు లక్ష్మీనారాయణ మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి దుశ్వాలువాతో సత్కరించి ఉత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు. శ్రీకాళహస్తిలో ఈనెల 10 నుండి 23 వరకు వైభవంగా నిర్వహించే శివరాత్రి బ్రహ్మోత్సవాలలో పాల్గొనాలని ఆయన పేర్కొన్నారు.

## జాతీయ రహదారిపై కారు బోల్తా

- స్వల్ప గాయాలతో బయటపడ్డ ఐదుగురు యువకులు
- అతివేగమే పమాదానికి కారణం




స్వల్ప గాయాలతో బయటపడ్డ యువకులు, బోల్తాపడిన కారు

లేపాక్షి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

మండల పరిధిలోని చోళసముద్రం సమీపంలో ఆదివారం జాతీయ రహదారిపై అతివేగంగా వచ్చిన కారు అదుపుతప్పి బోల్తా పడింది. వివరాల్లోకి వెళితే మడకశిర నుండి లేపాక్షికి ఐదు మంది యువకులు కారులో వస్తున్నారు. కారు అతివేగంగా రాగా జాతీయ రహదారిపై గుంతలు ఉన్నట్లు గమనించి బ్రేకులు వేయడం జరిగింది. దీంతో కారు అదుపుతప్పి రహదారి పక్కకు బోల్తా కొట్టింది. సమయానికి కారులోని ఎయిర్ బ్యాగ్స్ తెరుచుకోవడంతో ఐదు మంది స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఎయిర్ బ్యాగ్స్ ఓపెన్ కాక పోయి ఉన్నట్టయితే భారీ ప్రాణనష్టం జరిగి ఉండేదని పలువురు పేర్కొన్నారు. కారులో ప్రయాణిస్తున్న మైసూర్‌కు చెందిన రఘు, బీరప్ప, శబరి, సుదర్శన్, మోహన్‌లు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. విషయం తెలిసిన వెంటనే కానిస్టేబుల్ గంగాధర్ ప్రమాద స్థలానికి చేరుకున్నారు. అదే సమయంలో టోల్గేట్ అంబులెన్స్‌కు సమాచారం అందించడంతో ప్రమాదస్థలానికి చేరుకుంది. ప్రమాద బాధితులను చికిత్స నిమిత్తం అంబులెన్స్‌లో హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఎల్లమ్మ ఆలయ అర్చకునికి...

## శ్రద్ధాంజలి ఘటించిన డాక్టర్ దేవరాజ్‌స్వామి



నివాళులర్పిస్తున్న దేవరాజుస్వామి

గోరంట్ల, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

పట్టణంలోని గంగంపల్లి రోడ్డులో గల ఎల్లమ్మ ఆలయం వ్యవస్థాపకులు అర్చకులు చిన్న ఆంజనేయులు మృతి చెందారు. విషయం తెలుసుకున్న గుమ్మయ్యగారిపల్లి వద్ద గల మారెమ్మ ఆలయ వ్యవస్థాపకులు, అర్చకులు డాక్టర్ దేవరాజ్‌స్వామి అక్కడికి చేరుకుని చిన్న ఆంజనేయులు భౌతికదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## ఫిబ్రవరి 12 న సిఐటీయు సమ్మెను విజయవంతం చేయండి

- నాలుగు లేబర్ కోడ్ విధానాన్ని రద్దు చేయాలని సిఐటీయు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు పిలుపు



సమ్మె పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

కళ్యాణదుర్గం శ్రీరామ్ రెడ్డి పంప్ హౌస్ వద్ద ఆదివారం సిఐటీయు ప్రజా సంఘాలతో సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోర్టు విధానాన్ని రద్దు చేయాలని కార్మికులు కర్షకులు పోరాడి తమ ప్రాణాలు పోగొట్టుకొని రక్తపు మడుగులలో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కోడ్ విధానం అంబానీ అదాని పెట్టుబడు దారులకు కాంట్రాక్టుల కు ప్రైవేటు సంస్థలకు ఉపయోగపడేల ఉందన్నారు. నాలుగు లేబర్ కోడు కార్మిక కర్షకులకు శిక్షగా ఉంటుందని ఇప్పటికే అనంతపురం ఉమ్మడి జిల్లాలో శ్రీరామ రెడ్డి వాటర్ సెక్షన్ సత్యసాయి జిల్లా తాగునీటి వర్కర్లకు కాంట్రాక్టులు సంవత్సరం వేతనాలు ఇవ్వకుండా తాగునీటి పథకాన్ని పంచాయతీలకు అప్పచెప్పడం జరిగిందన్నారు .దీంతో అనేక ఇబ్బందులు గురి చేస్తూ కాళీ నూరు రూపాయలు బాండ్ పైన సంతకాలు చేయించు కొని అనేక కార్మికులను ఉపాధి లేకుండా తొలగించడం జరిగిందని గుర్తు చేశారు. 15 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఈపీఎఫ్ ఈఎస్ఐ అమలు చేయకుండా ఆ సొమ్మును కూడా కాంట్రాక్టులు దోచుకుంటున్నారని మండిపడ్డారు. కార్మికుల సొమ్మును దోచుకోవడం ప్రధాన అంశం నాలుగు లేబర్ కో డు విధానమే అంటూ ఇప్పటికైనా త్రాగునీటి పథకాన్ని పంచాయతీలకు అప్ప చెప్పరాదని , బకాయి వేతనాలు ఈపీఎఫ్ ఈఎస్ఐ చెల్లించాలని కనీస వేతనం చెల్లించాలని కోరారు. కార్మికులకు న్యాయం జరక్కపోతే వారి సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన పోరాటాలు చేపట్టడానికి సంసిద్ధమవుతారని హెచ్చరించారు. రైతు సంఘం లో ఉపాధి హామీ లు రైతుకు గిట్టుబాటు ధరలు లేకుండా రైతాంగాన్ని ఉరి తాళ్ళకు యాలాడదీస్తున్న లేబర్ కోడ్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలన్నారు. మహిళలకు రక్షణగా ఉండాల్సిన ప్రభుత్వాలు ఈరోజు మహిళల పట్ల అత్యాచారాలు జరుగుతున్న నడిరోడ్డు మీద చంపేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కళ్ళకు గంతలు కట్టుకుంటూ చూడని చూడనట్టు ఉండటం సరైన పద్ధతి కాదన్నారు. ఇప్పటికే ఆశ అంగన్వాడి కార్మికులు ప్రజలకు అనేక సేవలందిస్తూ చాలీచాలని వేతనాలతో బతుకుతున్న వారి వేతనాలు అడిగినప్పుడు వారి మీద ఉన్నత అధికారులను ఉసిగొల్పి మహిళలు అనే భావన లేకుండా వారిని పని ఒత్తిళ్ళతో మనోవేదనకు గురి చేస్తూ అనేక ఇబ్బందులు కురిచేయడం చాలా బాధాకరమన్నారు. మున్సిపల్ కార్మికులు ప్రజలందరి మలమూత్రాలు వెతిస్తు అనారోగ్యంతో చనిపోతే వారి కుటుంబంలో ఒక్కరికి కూడా సంవత్సరాలు తరబడి ఉపాధి ఇవ్వకపోవడం మున్సిపల్ కార్మికులకు వేతనం పెంచకపోవడం 12వ పిఆర్సి అమలు చేయకపోవడం మున్సిపల్ కార్మికులందరిని బిక్షగాల్లగా మార్చడం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మొండి వైఖరిగా వ్యవహరించడం ఎంతవరకు సమంజసమన్నారు. క తక్షణమే నాలుగు లేబర్ కోర్టు విధానాన్ని రద్దు చేయాలని లేని పక్షాన ఈ నెల ఫిబ్రవరి 12 వ తారీకున కళ్యాణదుర్గం ఆర్టీసీ బస్టాండ్ దగ్గర నుంచి ఆర్డిఓ ఆఫీస్ వరకు సిఐటియు ప్రజా సంఘాల కార్మికులందరూ ఐక్యమే సమ్మెను విజయవంతం చేస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా సమ్మె కరపత్రాలు రైతు సంఘం పోస్టు రిలీజ్ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఏటీఎం నాగరాజు ,రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాయుడు, అంగన్వాడి జిల్లా అధ్యక్షురాలు శకుంతల, సిఐటియు పట్టణ మండల కార్యదర్శి రంగనాథ్, అచ్యుత్, శ్రీరామ్ రెడ్డి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అశోక్, రాము, సత్య సాయి జిల్లా అధ్యక్షులు ఓన్నూరు స్వామి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్షులు నటరాజ్ ,హమాలీ యూనియన్ నాయకులు, తదితర సిఐటియు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బస్సు పాసు ఆమోదించాలి

డి.హిరెహాళ్ ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పదవ తరగతి విద్యార్థుల ఉత్తమ ఫలితాల సాధన లక్ష్యంగా చేపట్టిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా సెలవు రోజుల్లోనూ విద్యార్థులకు బస్సు పాస్ అంగీకరించేల ఆర్టీసీ అంబేద్కర్ లకు ఆదేశాలు జారీ చేయాలని ప్రధానోపాధ్యాయులు, జిల్లా వినియోగదారుల సంఘం సమైక్య ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు తెలిపారు. ఆదివారం డి.హిరెహాళ్ మండలం సోపులాపురం ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ఆదివారం ఇతర సెలవు దినాలలో కూడా ప్రత్యేక తరగతులకు హాజరవుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ విధిగా బస్సు పాసు కొనసాగించేల అనుమతించాలని ఆయన ఈ సందర్భంగ రాయదుర్గం ఆర్టీసీ డిపో అధికారులను ఆయన డిమాండ్ చేశారు. అనంతపురం జిల్లాలోని కొన్ని ప్రాంతాలతో పాటు రాయదుర్గం ప్రాంతంలో ఏపీఎస్ఆర్టీసీ కండక్టర్లు ఆదివారం ఇతర సెలవు దినాల్లో విద్యార్థుల బస్సు పాసులను అనుమతించడం లేదని మా దృష్టికి వచ్చిందన్నారు. దీంతో అనేక మంది విద్యార్థులు తరగతులకు హాజరుకావడంలో తీవ్ర అవస్థలు పడుతు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని ఇలా అయితే విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడంలో ఇబ్బందులకు గురవుతారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ ముఖ్యమైన విద్యా కార్యక్రమానికి రవాణా సమస్య అడ్డంకిగా మారడం అత్యంత విచారకరమన్నారు. విద్యార్థులు చదువుపై దృష్టి సారించాల్సిన సమయంలో ప్రయాణ సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొనడం ఏమాత్రం సమంజసం కాదని ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల అవసరాలు, ఇబ్బందులు తదితర అంశాలను దృష్టిలో ఉంచుకొని రాయదుర్గం డిపో మేనేజర్ తమ సిబ్బందికి తగిన సూచనలు జారీ చేయాలన్నారు. ఆదివారాలు సెలవు దినాలలో కూడా విద్యార్థుల బస్సు పాసులను ఎలాంటి నిర్బంధం లేకుండా అనుమతించేలా తక్షణ చర్యలు తీసుకోవలసిందిగా ఆయన రాయదుర్గం ఆర్టీసీ డిపో మేనేజర్ కు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా రీజనల్ మేనేజర్ జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని డిపో మేనేజర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసి, విద్యార్థులకు ఎక్కడా ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఇది విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన అత్యంత కీలక అంశం కావున సంబంధిత అధికారులు వెంటనే స్పందించి విద్యార్థులకు తగిన మేలు చేకూర్చాలని ఆయన విన్నవించారు.

## సమయపాలన లేని విద్యుత్ సరఫరాతో రైతులు అవస్థలు

గుడిబండ ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

మండలంలోని మండలపల్లి విద్యుత్ స సబ్ స్టేషన్ పరిధిలోని ఎస్ రాయపురం ఫీడర్ కు సక్రమంగా విద్యుత్ సరఫరా చేయకపోవడంతో రైతులు బోరు బావుల వద్ద పడిగాపులు కాస్తున్నారు. విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ సరఫరాలో సమయపాలన పాటించకపోవడంతో విద్యుత్ ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియక రైతులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇంటికి వచ్చి పొలం వద్దకు వెళ్లే లోపు విద్యుత్ సరఫరా ఆగిపోవడంతో విద్యుత్ శాఖ అధికారులపై రైతులు మండిపడుతున్నారు. విద్యుత్ సబ్ స్టేషన్లో నెలకొన్న సమస్యను ఎందుకు పరిష్కరించడం లేదని రైతులు ప్రశ్నిస్తున్నారు. విద్యుత్ ను సక్రమంగా సరఫరా చేయకపోవడంతో రైతులు సాగుచేసిన పంటలు ఎండిపోతున్నాయని రైతులు వాపోతున్నారు మండలపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ లో నెలకొన్న సమస్యను ఎందుకు పరిష్కరించడం లేదని రైతులు అధికారులను ప్రశ్నిస్తున్నారు విద్యుత్ సరఫరాను సక్రమంగా అందించకపోతే మండలపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ కార్యాలయం ముందు రైతులంతా కలిసి నిరసన కార్యక్రమాన్ని చేపడతామన్నారు. విద్యుత్ శాఖ ఉన్నతాధికారుల స్పందించి రైతులకు నాణ్యమైన విద్యుత్ ను సరఫరా చేసి రైతులు సాగుచేసిన పంటలు ఎండిపోకుండా చూడాలని రైతులు కోరుతున్నారు.

